పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

చెక్కును అందజేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

ఉప్పల్, జూన్ 7: చిల్కానగర్ డివిజన్‌లోని సాయిరాం నగర్ కాలనీ నివాసి కొల్లూరి సమ్మమ్మకు వారి నివాసానికి వెళ్లి శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ , కొండల్ రెడ్డి, జగన్, శ్రీనివాస్ యాదవ్,బాలకృష్ణగౌడ్, శ్యామ్, బంటిగౌడ్ ఉన్నారు.

నాగిశెట్టిపల్లిని కేశవరంతో కలిపి వార్డులుగా ఏర్పాటు చేయాలి

వినతి పత్రం సమర్పిస్తున్న డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి

మేడ్చల్, జూన్ 7: నూతనంగా ఏర్పాటైన మూడుచింతపల్లి మున్సిపాలిటీలో చేసిన వార్డుల విభజనలో నాగిశెట్టిపల్లి విభజన అసంబద్ధంగా ఉందని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి కమిషనర్‌కు శనివారం వినతి పత్రం సమర్పించారు. వార్డు విభజనలో నాగిశెట్టిపల్లికి సంబంధంలేని కొల్లూర్, లింగాపూర్ తండా, ఉద్దెమర్రి గ్రామాలకు చెందిన ఓటర్లతో గ్రామ ఓటర్లను కలిపారన్నారు. నాగిశెట్టిపల్లి నుంచి కొల్తూరు వెళ్లాలంటే వివిధ గ్రామాలను దాటి వెళ్లాల్సి ఉంటుందని, లింగాపూర్ తండాలో కలిపి అక్కడ వార్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేసినా సమస్యలపై అధికారులను కలిసేందుకు ఇబ్బందిగా ఉంటుందన్నారు. నాగిశెటిపల్లి నూతన పంచాయతీగా ఏర్పాటు కాకముందు కేశవరం పంచాయతీలో ఉండేదని, వార్డు విభజనలో కేశవరం పంచాయతీతో కలిసి వార్డులుగా ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యం ఉంటుందని ఆయన కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మేడ్చల్, జూన్ 7 : ఏడీఏ మేడ్చల్ విద్యుత్ ఉప కేంద్రంలో పాత బ్రేకర్ స్థానంలో కొత్త బ్రేకర్లను ఏర్పాటు చేయనున్న కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధించనున్నట్టు పట్టణ ఏఈ రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఉప కేంద్రం పరిధిలోని ఐడీఏ కండ్లకోయ, సీమర్, ఏడీఏ మేడ్చల్, చెక్ పోస్టు, వాటర్ గ్రిడ్, ఏడీఏ మేడ్చల్ ప్రాంతాలకు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.



జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

మౌలాలి డివిజన్ షాదుల్లా నగర్ ఈద్గాలో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

త్యాగానికి ప్రతీక బక్రీద్

- ఈద్గాల్లో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి

ఘట్‌కేసర్: బక్రీద్ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్

కాప్రా: ఓల్డ్‌కాప్రాలోని ఈద్గామైదానంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఈద్గాకమిటీ చైర్మన్ ఎం.కే.బద్రుద్దీన్, ముస్లిం మతపెద్దలు,ముస్లింలు

కాప్రా: ముస్లింలకు ఈద్ ముబారక్ చెబుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్కాజిగిరి,జూన్ 7: త్యాగానికి,సహనానికి బక్రీద్ పండుగ ప్రతీక అని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మౌలాలి డివిజన్ షాదుల్లా నగర్ ఈద్గాలో, బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డినిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ముస్లింలకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అమినుద్దీన్, భాగ్యానంద్, సత్యనారాయణ, ఉస్మాన్, ఇబ్రహీం, లియాకత్, నవాబ్, నర్సింగ్ రావు, వంశీ , సంతోష్, మారుతీ ప్రసాద్, ముస్లింలు పాల్గొన్నారు.

శిల్పారామంలో నృత్య ప్రదర్శనలు

ఉప్పల్, జూన్ 7: ఉప్పల్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఉషణ స్కూల్ అఫ్ డాన్స్ నాట్యాచారిని కుమారి యశ్వినీ శ్రీ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన చేపట్టారు. ఇందులో భాగంగా శబ్ద వందనం, మహా మహా గణపతిమ్, జతిస్వరం, జయ జయ రామ నాధ, లింగాష్టకం, వినరో భాగ్యము, పలుకే బంగారమాయెనా, ఏహి ముదం, అంశాలలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవ్య తూలికా, యశస్వినీ, ప్రణీక, సువర్చలా, శ్రీరామ్ సాహితి, స్వాతిశ్రీ, సర్వాణి, కార్తీక శర్మ, సాయి అక్షిత, లక్ష్మి ప్రియా, దీప నరేష్, చాతుర్య, నట్టువాంగం కుమారి యశ్వినీ శ్రీ, మ్రిదంగం వీరాస్వామి, గాత్రం సంజన, వయోలిన్ ధనుంజయ రావు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న కళాకారులు

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

ఉప్పల్, జూన్7 : జిల్లా కేంద్రంలోని నాచారం బహుజన సాహిత్య అకాడమీ కార్యాలయంలో శనివారం ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జిల్లా అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశనికి జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా ఇన్‌చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రతి గ్రామంలో నిర్వహించాలని, అదే విధంగా ప్రతి గ్రామంలో గ్రామ కమిటీ వేయాలని పిలుపునిచ్చారు. పద్మశ్రీ మంద కృష మాదిగ జాతి కోసం చేసిన పోరాటాన్ని గ్రామాల్లో తెలియజేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, దాంట్లో భాగంగా ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేసి ఉద్యమ ప్రస్థానాన్ని చూపించాలని అన్నారు. అదే విధంగా ఉద్యమనికి అండగా ఉన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కళా మండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్ మాదిగ , జాతీయ నాయకులూ కేశాపగా రాంచందర్ మాదిగ, కో ఇంచార్జ్ ముండ్రాతి అరుణ్ మాదిగ నాయకులు కోరిపాక అంజి మాదిగ , కేశవ్ మాదిగ, మహిళా అధ్యక్షురాలు సలోమి , సగ్గు శివ, బచ్చలికూర స్వామి , శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధులు

చర్లపల్లి చెరువులో డెవిల్ ఫిష్ దర్శనం

చర్లపల్లి చెరువు వద్ద డెవిల్‌ఫిష్‌ను చూపిస్తున్న మత్స్యకారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు

చర్లపల్లి, జూన్ 7: మత్స్యకారులకు జీవనోపాధిగా మారిన చర్లపల్లి చెరువులో టన్నుల కొద్ది డెవిల్‌ఫిష్ దర్శనమివ్వడంతో మత్స్యకారులు ఆందోళన గురయ్యారు. మృగాశిర కార్తె సందర్భంగా శనివారం చేపలు పట్టేందుకు వెళ్లిన మత్స్యకారులకు దయ్యం చేపలు టన్నుల కొద్ది వలలో పడడంతో వారు ఖంగుతిన్నారు.

ఈ సందర్భంగా చర్లపల్లి మత్స్యకారుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఈగ సత్యనారాయణ, విజయ్‌కుమార్, ప్రతినిధి ఎంకిరాల నర్సింహులు మాట్లాడుతూ ప్రభుత్వం చేప పిల్లలను అందజేయడంతో చెరువులో వదిలామని, దీంతో దయ్యం చేపల పిల్లలు రావడంతో టన్నుల కొద్ది చేపలు చెరువులో పెరిగాయన్నారు. అదేవిధంగా గత ఆరు నెలల క్రితం చెరువులో మూడున్నర లక్షలతో చేప పిల్లలను కొనుగోలు చేసి చెరువులో వదిలామని దయ్యం చేపలు చెరువులో వేసిన చేప పిల్లలను తినడంతో చెరువు మొత్తం దయ్యం చేపలతో నిండిపాయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా మత్స్యకారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు చెరువును సందర్శించి తమను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి మత్స్యకారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

పద్మ శాలి సంఘం నూతన కార్యవర్గం ప్రతినిధులు.

రామంతాపూర్, జూన్ 7: రామంతాపూర్ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం రామంతాపూర్ పద్మశాలి మార్కండేయ ఆలయ ప్రాంగణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండా కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శిగా శిరీషాల విజయప్రకాష్ కోశాధికారిగా కొంగరి బాలచంద్రయ్య ఉపాధ్యక్షులుగా స్వామి యాదగిరి ఏలే రమేష్ జెంట్స్ సెక్రటరీలుగా శేఖర్ గజం మురళి ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వేణు నరసింహులు సహాయ కోశాధికారిగా మురళి ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నారాయణదాసు సురేష్ సలహాదారులుగా రామ్ నర్సయ్య రవీందర్ వెంకటయ్య రాములు యాదగిరి చిక్క సత్యనారాయణ తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీని ఎలక్షన్ అధికారి అడ్వకేట్ మాచర్ల రంగయ్య సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కార్య వర్గ ప్రతినిధులు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

వార్డు కార్యాలయం తొలగింపునకు నిరసనగా నేడు కీసరలో ధర్నా

కీసర, జూన్ 7: కీసరలోని వార్డు కార్యాలయాన్ని తొలగించడానికి ప్రయత్నాలు చేస్తున్న మున్సిపల్ అధికారుల పనితీరుకు నిరసనగా ఈనెల 8వ తేదీన ఉదయం 11గంటలకు కీసరలో పెద్ద ఎత్తున్న ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పలు పార్టీల నేతలు తెలిపారు.

బ్రహ్మోత్సవ పూజల్లో ఎమ్మెల్యే మర్రి

మల్కాజిగిరి: వసంతపురి కాలనీలో వల్లభ గణపతి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవ పూజల్లో శనివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, మాజీ కౌన్సిలర్ మురళీధర్ రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్ట్ సురేష్‌కు సంతాపం



సరేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

ఉప్పల్, జూన్ 7 : ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మాదిరాజు సురేష్ కుమార్‌కుఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆవరణలో సంతాప సభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ ప్రతినిధులు వెంకట్రామిరెడ్డి, మహేందర్ రెడ్డి, నరోత్తం రెడ్డి, సురేష్, శ్రీనివాస్, శ్రీధర్ రావు, కిశోర్, సాగర్ , యాదగిరి, శివాజీ, అశోక్, శ్రీశైలం, శ్రావణ్ ,రాజు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఉచిత భోజనం, తాగు నీటి సరఫరా

ప్రజలకు భోజనం వడ్డిస్తున్న బసవ క్రేంద్రం అధ్యక్షుడు డాక్టర్ నాగ్ నాథ్‌మాశెట్టి

తెలుగు యూనివర్సిటీ, జూన్ 7: నగరంలో మృగశిర కార్తె సందర్భంగా ఉబ్బసం వ్యాధితో బాధపడుతున్న బత్తిన సోదరులు పంపిణీ చేస్తున్న చేప ప్రసాదం కోసం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ కు చేరుకున్న ప్రజలకు సామాజిక సేవలో బాగంగా దశాబ్దాలుగా ఉచితంగా ఆహార పదార్థాలను పంపిణీ చేస్తున్న తెలంగాణ బసవ క్రేంద్రం అధ్యక్షుడు డాక్టర్ నాగ్‌నాథ్ మాశెట్టి ఆధ్వర్యంలో శనివారం పూజలు నిర్వహించి భోజనాలు, తాగు నీటిని సరఫరా చేశారు.

తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో చేప ప్రసాదం కోసం వచ్చిన వారికి శని, ఆది, సోమవారాలలో ఉదయం టిఫిన్, టీ, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు తాగు నీటిని సరఫరా చేసేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టారు. ఈ సేవా గత 25 ఏళ్లుగా నిర్వహించడంలోనే తృప్తి ఉన్నదని నాగ్ నాథ్ మాశెట్టి తెలిపారు. ఆదివారం చేప ప్రసాదం పంపిణీ చేస్తున్న తరుణంలో ముం దుగానే ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చారని వారికి ఏ లోటు లేకుండా ఆహారం అందిస్తామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం పాలక మండలి మాజీ సభ్యుడు, బసవ సంక్షేమ సమితి అధ్యక్షులు కాల్వ మల్లికార్జునప్ప, బాజాపా నాయకులు గోవింద్ రాటి, ప్రతినిధులు దినేష్, నాగరాజ్, అశోక్ మాసెట్టి, రమేశ్ సోలపురే, బాబు మాసెట్టి, ప్రశాంత్, సంతోష్ తదితరులు పాల్గొని సామాజిక సేవలో భాగస్వాములయ్యారు.

దరఖాస్తుల ఆహ్వానం

చర్లపల్లి, జూన్ 7 : ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఉద్యోగ అవకాశాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నామని క్యాడర్ టెక్ మహీంద్రా ఫౌండేషన్ ప్రతినిధి నాగరాజు పేర్కొన్నారు. శనివారం కుషాయిగూడలో ఆయన మాట్లాడుతూ క్యాడర్ టెక్ మహీంద్రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతి, యువకులకు కంప్యూటర్ కోర్సుల్లో ఉచితంగా నాలుగు నెలల పాటు శిక్షణ ఇస్తున్నామని ఆయన తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు వివిధ కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, 18నుంచి 27సంవత్సరాల్లోపు ఉన్న యువతి, యువకులు కోర్సును సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. వివరాలకు ఈసీఐఎల్‌లోని తమ కార్యాలయంలో పేర్లను నమోదు చేసుకోవాలని, వివరాలకు ఫోన్ నెంబర్ 9100056 583లో సంప్రదించాలని ఆయన కోరారు.

ఇద్దరు అదృశ్యం



సాయి గంగాధర్ (ఫైల్)

మల్కాజిగిరి, జూన్ 7: సివిల్ కాంట్రాక్టర్ అదృశ్యమైన ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ కొండలు కథనం ప్రకారం.. వసంతపురి కాలనీకి చెందిన సాయి గంగాధర్(40) సివిల్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తుంటాడు. జనవరి 23న ఉదయం పని కోసం వెళ్ళాడు. రాత్రికి తిరిగి రాలేదు. ఇతని భార్య అరవపల్లి వాణి భర్తకు ఫోన్ చేసింది. భర్త గంగాధర్ సివిల్ కాంట్రాక్ట్ పనిపై ఉన్నాను నాలుగైదు రోజుల్లో వస్తానని చెప్పాడు. ఐదు రోజుల తర్వాత సాయి గంగాధర్ ఇంటికి రాలేదు. ఫోన్ స్విచ్ఛాఫ్ ఉన్నది. ఆయన కోసం కుటుంబ సభ్యులు అంతటా వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో భార్య వాణి శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అప్పుల బాధతో..

ఘట్ కేసర్: అప్పుల బాధతో ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం...ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఈడబ్ల్యూఎస్ కాలనీలో నివాసం ఉంటున్న ధర్మబోయిన శంకరయ్య(62) ఈనెల 2న ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అతని కుటుంబ సభ్యులు బంధుమిత్రుల వద్ద వెతికినా ఫలితం లేకపోవడంతో శనివారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఇటీవల అప్పులు ఎక్కువ కావడంతో ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదని పేర్కొన్నారు. శంకరయ్య కుమారుడు తరుణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఉప్పల్, జూన్ 7: అనారోగ్యంతో మరణించిన ఉప్పల్ డివిజన్ వినాయకనగర్‌కు చెందిన వడ్డేపల్లి కృష్ణ కుమారుడు అఖిల్ కుటుంబానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు భారత రాష్ట్ర సమితి ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు నాగరాజు

పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే దిశగా..



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మభూషణ్, ఢిల్లీ ఎయిమ్స్ కార్డియాలజీ మాజీ హెడ్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి

మాదాపూర్, జూన్ 7: ఆరోగ్య సంరక్షణ రంగంలో స్థిరమైన సంరక్షణ పద్ధతులు, పర్యావరణ బాధ్యతను ప్రోత్సహించే లక్ష్యం తో ముందుకు సాగుతున్నట్లు పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మభూషణ్, ఢిల్లీ ఎయిమ్స్ కార్డియాలజీ మాజీహెడ్, డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి అన్నా రు. మాదాపూర్‌లోని హైటెక్ సిటీ లో యశోద దవాఖానల యాజమాన్యం సహకారంతో పర్యావరణ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు.డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ .. మానవ ఆరోగ్యాన్ని సమర్థిస్తూ పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడంలో యశోద దవాఖాన యాజమాన్యం ముం దుంటుందన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు, డాక్టర్ దిలీప్ బానుశాలి ఆసుపత్రి పరిశ్రమ (వైద్యరంగం) ద్వారా పర్యావరణ రక్షణ యొక్క అవసరం ఆవశ్యకతను వివరించారు. యశోద ఆసుపత్రి లీడ్ హాస్పిటల్ సౌత్‌జోన్ రెండు వద్ద మెడికల్ సర్వీసెస్ డాక్టర్ లింగయ్య పర్యావరణ కార్యక్రమాలు, సహాయం, వ్యవస్థల అత్యవసర అవసరాన్ని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దవాఖానలు, నర్సింగ్ హోమ్స్ నుంచి ఆహ్వానితులు, హరిత కార్యక్రమాలను అభ్యసిస్తున్న దవాఖానలకు అవార్డులు అందజేశారు.

కార్యక్రమంలో పర్యావరణ సహాయక సేవలు ఉత్పత్తులు ప్రదర్శించారు. కార్యక్రమంలో నిపుణుల చర్చలు, భాగస్వామ్య సెషన్లు, గ్రీన్‌హెల్త్ కోసం తీసుకోవలసిన చర్యలు, నిపుణుల నుంచి స్థిరమైన పద్ధతులను అనుసంధించడానికి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందిద్దామని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సతీశ్ రెడ్డి, డాక్టర్ రమేశ్, డాక్టర్ రజనీకుమారి, డాక్టర్ అశ్విని, అమరేశ్వర్, శాంతిభట్టాచార్య, డాక్టర్ అమితా రాణి, డాక్టర్ కీర్తన, బాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంత్రివర్గ సమావేశాల్లో పెన్షనర్ల ఊసేలేదు

ఖైరతాబాద్, జూన్ 7 : రాష్ట్ర మంత్రివర్గ సమావేశాల్లో పెన్షనర్ల ఊసే ఎత్తడం లేదని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ. రాజేంద్ర బాబు, ఎంవీ నర్సింగరావు, ఆర్థిక కార్యదర్శి బి. నర్సయ్యలు శనివారంఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం మొక్కుబడిగా డీఏను ప్రకటించడం సరికాదని, ఇటీవల ఉప ముఖ్యమంత్రి విడుదల చేసిన ప్రకటనలో కూడా పీఆర్‌సీ గురించి ఎలాంటి ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ కేర్ విధానంలోనూ స్పష్టత లేదని, అందరికీ నెలకు రూ.500 వసూలు చేయడం కంటె పెన్షనర్ల పెన్షన్ ఆధారంగా రూ.150, రూ.300, రూ. 500గా మూడు గ్రూపులుగా విభజించాలన్నారు. అదే మొత్తాన్ని ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్‌లో జమ చేయాలని కోరారు.

ప్రాథమిక విద్య బలోపేతం కావాలి

సమావేశంలో మాట్లాడుతున్న అగస్టిన్

ఖైరతాబాద్, జూన్ 7 : గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక విద్య బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామీణ విద్యాజ్యోతి భారత్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సోమశేఖర్ అన్నారు. శనివారం సాయంత్రం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డైరెక్టర్ షిజు ఆగస్టిన్‌తో కలిసి మాట్లాడారు. గ్రామా ల్లో విద్యాభివృద్ధి కోసం తమ సంస్థ ద్వారా పాఠశాలలను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. తెలంగాణ, ఏపీలో సుమారు 50 పాఠశాలలు ఏర్పాటు చేస్తామని, మహిళా సాధికారిత కోసం ఇంటర్ ఆపై చదువులు పూర్తి చేసిన మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారిని ఉపాధ్యాయులుగా నియమిస్తామన్నారు. ఆసక్తిగల మహిళలు www. allindi aprivateschools.org వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

11న ఆర్‌వీసీ ఇనిస్టిట్యూట్ ప్రారంభం

చైర్మన్ ఆర్‌వి. చంద్రశేఖర్

నేరేడ్‌మెట్, జూన్ 6: మల్కాజిగిరిలో ఈనెల 11వ తేదిన ఆర్‌విసి ఇనిస్టిట్యూట్ ప్రారంభిస్తున్నట్లు చైర్మన్ ఆర్‌వి చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నీట్ లాంగ్‌టర్మ్ క్లాసులు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. అతి తక్కువ ఫీజు నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆర్‌విసి ఇనిస్టిట్యూట్‌లో సంప్రదించాలని కోరారు.

హనుమాన్ ఆలయ పాలక మండలి చైర్మన్‌గా ఈదులకంటి

చంపాపేట: కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు మండలి నూతన చైర్మన్‌గా ఎన్నికైన ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా దేవాదాయశాఖ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, కార్యనిర్వహణ అధికారి లావణ్య ఆధ్వర్యంలో చైర్మన్ కార్యాలయంలో నిర్వహించిన ధర్మకర్తల మండలి సమావేశంలో సత్యనారాయణరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM VIII ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: MEDCHAL
I.A.No. 399 OF 2024 IN O.S.No. 904 OF 2024
Between:
Smt.K.Lakshmamma ...Petitioner/Plaintiff
AND
Manney Venkatesham and Others ...Respondents/Defendants
To,
1) Manney Venkatesham, S/o.Late Narayana, Aged about 55 years, Occ: Business, R/o. Flat.No.1-112, Thumkunta Village, Shamirpet Mandal, Medchal-Malkajgiri District.
2) Manney Indira, W/o. Manney Venkatesham, Aged about 50 years, Occ: Housewife, R/o.Flat.No.1-112, Thumkunta Village, Shamirpet Mandal, Medchal-Malkajgiri District.
...Respondents/Defendant No.1 & 2
This is to inform that the above named Petitioner/Plaintiff have filed the above Suit for Cancellation of Sale Deed and Recovery of Possession also filed the above I.A for Ad-Interim Injunction restraining you from not to alienate the property i.e., Plot No.19, admeasuring 172.0 Sq. yards or 143.79 Sq. meters, in Survey No.12, Situated at Thumkunta Village & Gram-Panchayat, Shamirpet Mandal, Malkajgiri-Medchal District, against the defendants and the case is posted on 19-06-2024 for your appearance, you are hereby directed to appear before the above mentioned court, on the above said date at 10.30.A.M. either in person or through an Advocate, if you failed to appear before the court, the matter will be decided as per law in your absence.
// By the Order of the Court //
M/s.R.SUDHAKAR, Advocate,
Office at Flat No.101, Vijaya Mani Sai Arcade, H.No.81-369/370/346, Shivaji Nagar, Secunderabad-03.